జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం- ప్రజల కోసం

నిజామాబాద్

సోమవారం 20 మే 2024 పేజీలు 8



ఎట్టకేలకు ఎన్నికల తాతంగం ముగింపు దగ్గర పడుతుండటంతో భూబాధితులు ధరణి సమస్యల పరిష్కారం కోసం ఎదురు చూస్తున్నారు. కొత్తగా ఏర్పాడిన రాష్ట్ర ప్రభుత్వం ధరణి ధరఖాస్తులను పరిష్కారించేందుకు చర్యలు చేపట్టింది. దీని కోసం ఫిబ్రవరి 1 నుంచి జూన్ 4 వరకు వ్యవధిని నిర్ణయించింది. అయితే ఇంతలోనే మార్చిలోనే పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో పని ముందుకు సాగలేదు. దీనికి తోడు రాష్ట్ర వ్యాప్తంగా 2.45 లక్షల ధరఖాస్తులు రాగా వీటిలో 1.45 లక్షల ధరఖాస్తులు పరిష్కారం అయ్యాయి. వీటిలో నిజామాబాద్ జిల్లాలో పది వేలకు ధరఖాస్తులు నమోదు అయ్యాయి. వీటిలో సగం వరకు పరిష్కారం అయ్యాయని అధికారులు చెబుతున్నారు. కానీ మెజారీటీ ధరఖాస్తులు చిన్న చిన్న లిటిగేషన్‌లో ఉన్నట్లు తెలుస్తుంది. వీటిని పరిష్కారం చేసే దిశలో ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కానీ వివిధ స్థాయిలో అధికారులకు అధికారం ఉన్నప్పటికి ఉద్దేశ్య పూర్వకంగా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పంపుతున్నట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. మాడ్యుల్‌లో అధికారులు చేసిన తప్పిదాలకు సైతం రైతులు బాధితులు కావాల్సి వచ్చింది. సబ్ రిజిస్ట్రార్ స్థాయిలో రిజిస్ట్రేషన్ అధికారులు లేదా మండల స్థాయిలో పరిష్కారం కావాల్సిన ధరఖాస్తులను పైఅధికారులకు పంపి ఇబ్బందులకు గురి చేస్తున్నారు. వీటిలో మెజారీటి కేసులు వైట్‌కాలర్ వ్యక్తుల వ్యవహారం కావడంతో రెవెన్యూ అధికారులు చేతులు ఎత్తివేస్తున్నారు. గత సంవత్సరం చేసిన ధరఖాస్తులను కొత్త ప్రభుత్వం ఆదేశాలతో కలెక్టరేట్ నుంచి తిరిగి కింది స్థాయి అధికారులకు పంపించారు. దీంతో బాధితులు మరోసారి రెవెన్యూ కార్యాలయం చుట్టు ప్రదక్షిణలు చేస్తున్నారు.

(నిజామాబాద్ ప్రతినిధి -ప్రజాజ్యోతి-ఎడ్ల సంజీవ్)

**ఎన్నికల కోడ్ ముగింపుపై అందరి దృష్టి**

**పెండిరగ్‌లో ఆరు వేలకుపైగా ధరఖాస్తులు**

**మరోసారి కసరత్తు చేస్తున్న అధికారులు**

**రియల్ ఎస్టేట్ ఒత్తిడిలో రెవెన్యూ అధికారులు**

2 లో..

# ధరణి ధరఖాస్తులకు మోక్షం ఎప్పుడు?




# గొర్రెల పంపిణీకి మోక్షమెప్పుడు

**నిజామాబాద్, మే 19:** గొల్లకుర్మలను ఆర్థికంగా బలోపేతం చేసి ఉపాధి అవకాశాలు మెరుగు పరిచేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన గొర్రెల పంపిణీ కార్యక్రమం తీసుకొచ్చింది. కుల వృత్తులను ప్రోత్సహించడంలో భాగంగా గొల్ల కుర్మలకు గొర్రెలు ఇచ్చేందుకు 2017 జూన్‌లో కేసీఆర్ ప్రభుత్వం అమలులోకి తెచ్చింది. మంచిర్యాల జిల్లాలో మొదటి విడతలో 5833 మందికి గొర్రెలు పంపిణీ చేయాలనే లక్ష్యంతో ప్రణాళికలు సిద్ధం చేశారు. కానీ 5719 మందికి గొర్రెల పంపిణీ గ్రౌండింగ్ చేశారు. మొదటి విడతలో జరిగిన పొరపాట్లను అధిగమించేందుకు రెండో విడతను 2018 మార్చిలో రెట్టింపు ఉత్సాహంతో ప్రారంభించారు. 5786 మందికి గొర్రెలు పంపిణీ చేయాలనే లక్ష్యంతో ప్రారంభించిన రెండో విడత పంపిణీ పక్కదారి పట్టింది. రాష్ట్రంలో పశు సంవర్ధక శాఖ అధికారులు గొర్రెల కొనుగోలు చేసి ఇచ్చే ఏజెన్సీలు కుమ్మక్కై దళారులకు కాసుల పంట కురిపించారు. దీంతో గొర్రెల పంపిణీ ప్రారంభానికి ముందే విమర్శలు ఎదుర్కొంది. రెండో విడతలో 5786 మందికి గొర్రెలు పంపిణీ చేయాలనే లక్ష్యాన్ని నిర్ధేశించగా కేవలం 2297 యూనిట్‌లు గ్రౌండింగ్‌కు నోచుకున్నాయి. మూలధనం వాటా చెల్లించిన లబ్ధిదారులకు ఐదేండ్లు గడిచినా గొర్రెలు రాక, ఇటు డబ్బులు



చెల్లించకపోవడంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. మొదటి విడతలో లబ్ధిదారుని వాటా రూ.31,250 చెల్లిస్తే రూ.1.25 లక్షల విలువ గల 20 గొర్రెలు, ఒక పొట్టేలును లబ్ధిదారునికి అందజేశారు. రెండో విడతలో రూ.43,750 మూలధనం వాటాను లబ్ధిదారులు చెల్లిస్తే రూ.1.75 లక్షల విలువ గల 20 గొర్రెలు, ఒక పొట్టేలును కొందరికి అందజేశారు.

# 23వ జూనియర్ రాష్ట్ర స్థాయి వూషూ (మార్షల్ ఆర్ట్స్) పోటీలకు ఎంపికలు




**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మే 19:** ఈనెల 18 వ తేదీన అమట్యూర్ వూషూ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా, టిటిడి కళ్యాణ మండపంలో రెండవ జూనియర్ రాష్ట్రస్థాయి వూషూ క్రీడల ఎంపికలు అమెచ్యూర్ వూషూ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మరియు తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ప్రేమ్ రాజ్ గారి ఆధ్వర్యంలో జరిగాయి. ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా 46వ డివిజన్ కార్పొరేటర్ అక్బర్ హుస్సేన్, సీనియర్ టిఆర్ఎస్ లీడర్ రఫీ ఖురేషి, మహమ్మద్ తాజమల్, గన్ షూటింగ్ డైరెక్టర్ మహమ్మద్ గారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ రాష్ట్ర స్థాయి ఎంపిక పోటీలలో తెలంగాణ రాష్ట్రం నుండి మొత్తం 22 జిల్లాల 195 మంది క్రీడాకారులు పాల్గొనగా, ఇందులో 50 మంది (బాల, బాలికలు ) క్రీడాకారులను ఎంపిక చేశారు. ఇందులో 15 బంగారు, 2 రజత పతకలు సాధించి రంగారెడ్డి జిల్లా మొదటి స్థానంలో ఉండగా, 7 బంగారు, 6 రజత పతకలు సాధించి హైదరాబాద్ రెండవ స్థానంలో, 7 బంగారు, 1 రజత పతకం సాధించి నిజామాబాద్ జిల్లా మూడవ స్థానంలో ఉంది.ఎంపిక చేసిన 50 మంది క్రీడాకారులు త్వరలో జూలై 26 నుండి 31 వ తేదీలలో కోయింబత్తూరు, తమిళనాడు రాష్ట్రంలో జరిగే 23 వ జూనియర్స్ జాతీయ స్థాయి వూషూ పోటీలలో తెలంగాణ రాష్ట్రం నుండి పాల్గొననున్నారు అని అమెచ్యూర్ వూషూ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్ ఒమర్ గారు ప్రకటన తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల రాష్ట్ర అధ్యక్షులు మరియు కార్యదర్శులు, జాతీయ, రాష్ట్ర స్థాయి న్యాయ నిర్ణేతలు, జిల్లా కోచ్ లు, క్రీడాకారులు తల్లి, దండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా ఊరపోచమ్మ పండగ సంబరాలు

**సిరికొండ, మే 19 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్:** మండలంలోని చిన్న వాల్గోట్ గ్రామంలో ఆదివారం ఊరపోచమ్మ పండగను ఘనంగా నిర్వహించారు ముందుగా అన్ని సంఘాల వారు బోనాలతో అమ్మవారి మందిరానికి వెళ్లి మొక్కులు తీర్చుకున్నారు అనంతరం గ్రామంలో పాడిపంటలు పశుపక్షాదులు సుఖసంతోషాలతో ఉండాలని ప్రజల పైన కోపగించుకోకుండా ఎల్లవేళల కాపాడాలని వేడుకున్నారు కార్యక్రమంలో అన్ని కుల సంఘాల సభ్యులు మహిళలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# ధరణి ధరఖాస్తులకు మోక్షం ఏప్పుడు

**ఎన్నికల కోడ్ ముగింపుపై అందరి దృష్టి - పెండిరగ్‌లో ఆరు వేలకుపైగా ధరఖాస్తులు**

**మరోసారి కసరత్తు చేస్తున్న అధికారులు - రియల్ ఎస్టేట్ ఒత్తిడిలో రెవెన్యూ అధికారులు**

**(నిజామాబాద్ ప్రతినిధి ప్రజాజ్యోతి ఎడ్ల సంజీవ్):** ఎట్టకేలకు ఎన్నికల తాతంగం ముగింపు దగ్గర పడుతుండటంతో భూబాధితులు ధరణి సమస్యల పరిష్కారం కోసం ఎదురు చూస్తున్నారు. కొత్తగా ఏర్పాడిన రాష్ట్ర ప్రభుత్వం ధరణి ధరఖాస్తులను పరిష్కారించేందుకు చర్యలు చేపట్టింది. దీని కోసం ఫిబ్రవరి 1 నుంచి జూన్ 4 వరకు వ్యవధిని నిర్ణయించింది. అయితే ఇంతలోనే మార్చిలోనే పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో పని ముందుకు సాగలేదు. దీనికి తోడు రాష్ట్ర వ్యాప్తంగా 2.45 లక్షల ధరఖాస్తులు రాగా వీటిలో 1.45 లక్షల ధరఖాస్తులు పరిష్కారం అయ్యాయి. వీటిలో నిజామాబాద్ జిల్లాలో పది వేలకు ధరఖాస్తులు నమోదు అయ్యాయి. వీటిలో సగం వరకు పరిష్కారం అయ్యాయని అధికారులు చెబుతున్నారు. కానీ మెజారీటీ ధరఖాస్తులు చిన్న చిన్న లిటిగేషన్‌లో ఉన్నట్లు తెలుస్తుంది. వీటిని పరిష్కారం చేసే దిశలో ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కానీ వివిధ స్థాయిలో అధికారులకు అధికారం ఉన్నప్పటికీ ఉద్దేశ్య పూర్వకంగా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పంపుతున్నట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. మాడ్యుల్‌లో అధికారులు చేసిన తప్పిదాలకు సైతం రైతులు బాధితులు కావాల్సి వచ్చింది. సబ్ రిజిస్ట్రార్ స్థాయిలో రిజిస్ట్రేషన్ అధికారులు లేదా మండల స్థాయిలో పరిష్కారం కావాల్సిన ధరఖాస్తులను పైఅధికారులకు పంపి ఇబ్బందులకు గురి చేస్తున్నారు. వీటిలో మెజారీటి కేసులు వైట్‌కాలర్ వ్యక్తుల వ్యవహారం కావడంతో రెవెన్యూ అధికారులు చేతులు ఎత్తివేస్తున్నారు. గత సంవత్సరం చేసిన ధరఖాస్తులను కొత్త ప్రభుత్వం ఆదేశాలతో కలెక్టరేట్ నుంచి తిరిగి కింది స్థాయి అధికారులకు పంపించారు. దీంతో బాధితులు మరోసారి రెవెన్యూ కార్యాలయం చుట్టు ప్రదక్షిణలు చేస్తున్నారు.

**కాసులు లేనిదే ఫైల్ కదలదు**

రెవెన్యూ అధికారులు కాసులు లేనిదే ఫైల్ కదిలించడం లేదు. కలెక్టరేట్ నుంచి వెనక్కి వచ్చిన ధరఖాస్తులను పరిష్కారించడంలో కాలయాపన చేస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్‌తో ధరణి ధరఖాస్తుల పరిష్కారానికి కళ్లెం పడిరది. జూన్ 4 నాటికి ఎన్నికల కోడ్ పూర్తి అవుతుంది. మరుసాటి రోజు నుంచి దరణి ధరఖాస్తుల పరిష్కారం కోసం బాధితులు ఇప్పటికే చక్కర్లు కొడుతున్నారు. మాడ్యుల్‌లో పరిష్కారం చేసే ధరఖాస్తులను సైతం సర్వే పేర్లతో, విచారణ పేరుతో, పహణిల పేరుతో వాయిదాలు వేస్తు రెవెన్యూ అధికారులు పెండిరగ్‌లో పెడుతున్నారు. వాస్తవానికి మండల రెవెన్యూ అధికారుల స్థాయిలో పరిష్కారం కావాల్సిన ధరఖాస్తులను రెవెన్యూ ఇన్స్‌పెక్టర్, సర్వేయర్ స్థాయిలోనే ఇబ్బందులకు గురి చేస్తున్నారు. దీనికి తోడు రియల్ ఎస్టేట్ వ్యాపారులు కలుగజేసుకోవడంతో మరిన్ని కేసులకు పరిష్కారం దొరకకుండా చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనాల మేరకు పరిష్కారం చేయాల్సిన అధికారులే బాధితులకు శాపంగా మారారు. ఒకవైపు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నప్పటికి కొంత మంది అధికారుల నిర్లక్ష్యం కారణంగా ధరఖాస్తుల పరిష్కారానికి మోక్షం లభించడం లేదు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నారు.

## పోతంగల్ గ్రామంలో గుండెపోటుతో మరణించిన కుటుంబానికి ఆర్థిక సాయం

### డాక్టర్ మాజీ ఆప్షన్ సభ్యులు ఎం ఏ హకీమ్



**కోటగిరి, మే 19, ప్రజా జ్యోతి,:** పోతంగల్ మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన ముస్లిం వ్యక్తి రాత్రి గుండెపోటుతో హాస్పిటలకు తీసుకెళ్లే మధ్యలో ఆయన మరణించింది, ఆయన పేరు షేక్ అనీస్, ఆయన కుటుంబానికి, ఆదివారం ఆర్థిక సాయం జల్లా పల్లి యంపి,, డాక్టర్ హకీమ్ వారి కుటుంబానికి ఆర్థిక సాయం చేసి ప్రకారసాన్ని సానుభూతి తెలిపారు వారి కుటుంబ సభ్యులకు తన వంతు సహాయం గా ఐదువేల రూపాయలను అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు ఈ కుటుంబం నిరుపేద కుటుంబం బతుకుదెరువు కోసం కోరుట్లలో పనిచేస్తున్నారని తెలియజేయడం ఆయన వచ్చి బాధితురాలికి మాజీ కో ఆప్షన్ సభ్యులకు తెలియజేయగా ఆయన స్పందించి ఆర్థిక సాయం అందజేశార నీ కుటుంబ సభ్యులు తెలిపారు ఓటు వేసి కోరుట్ల వెళ్లిన తర్వాత గుండెల్లో నొప్పి రావడంతో ఆసుపత్రికి తీసుకువెళ్లే మార్గమధ్యలోని మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు శనివారం రాత్రి శవాన్ని పోతంగల్ ఆదివారం అంత్యక్రియలు నిర్వహిస్తామన్నారు యంపి అఖిము ఆర్థిక సాయం, కార్యక్రమం ఆయనతో పొతంగల్ గ్రామం ప్రజలు, సలీం, రసూల్, పాషా బాయ్, బీర్పూర్ హామీన్, పలువురులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం




**నందిపేట్ ప్రజ జ్యోతి :** నందిపేట మండల కేంద్రంలోని నవోదయ హైస్కూల్ 2005 - 2006 సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు తమ స్నేహితులందరినీ 18 సంవత్సరాల తర్వాత కలవడం చాలా సంతోషంగా ఉందని విద్యార్థులు తెలిపారు అలనాటి జ్ఞాపకాలను అందరు కలిసి గుర్తు చేసుకొని పాఠశాల రోజులను మర్చిపోలేమని అభివర్ణించారు తదనంతరం తమకు విద్య నేర్పిన గురువులకు సన్మానాలు చేశారు. తాము ఈ స్థాయిలో ఉండడానికి ఉపాధ్యాయుల కృషి ఎనలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు రమేష్, ఉపాధ్యాయులు రాజేందర్ కే ఎల్ ఎన్ రావు గంగాధర్ ఆనంద్ దేవన్న హనుమాన్లు గిరి మానస పల్లవి మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**మాక్లూర్,(ప్రజాజ్యోతి,మే 19:** మండలంలోని కొత్తపల్లి ఉన్నత పాఠశాలలో1999-2000 లో పది తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకచోట చేరి గత అనుభవాలు నెమరు వేసుకున్నారు.25 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారంతా ఒకరికొకరు పలకరించుకొని వారి జీవన స్థితిగతులు పంచుకొని రోజంతా ఆనందంగా గడిపారు.అనంతరం ఆనాటి ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో గోపు రంజిత్,కొంపల్లి నగేష్ గౌడ్,సంజీవ్ ,శ్రీకాంత్ ,గంగాధర్, రవి,గంగయ్య ,రాజేష్,సాయిబాబా,బండి సంజీవ్, అన్నపూర్ణ, స్వప్న,సుజాత, సంతోషి,శ్వేత, శాలిని,తదితరులు, పాల్గొన్నారు.